
మార్పు కోసం ...


# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL




ప్రచురణ: అనంతపురం సంపుటి:13 సంచిక : 204 బుధవారం 17.01.2024 పేజీలు 4 వేల 2.00 సర్క్యులేటెడ్ బై . విజయవాడ. అనంతపురం. కర్నూలు. కడప. సత్యసాయి. అన్నమయ్య రాయచోటి. చిత్తూరు. తిరుపతి. నంద్యాల.

# కాళీ పూజ చేస్తా



**కోల్‌కతా: మరో ఉదయం**

ఈనెల 22వ తేదీన కోల్‌కతాలోని కాళీమందిర్‌లో ప్రత్యేక పూజలు చేయనున్నట్లు ఆ రాష్ట్ర సీఎం మమతా బెనర్జీ తెలిపారు. కాళీ మందిర్‌లో పూజలు చేసిన తర్వాత.. అక్కడ నుంచి ఓ భారీ ర్యాలీ తీయనున్నట్లు ఆమె చెప్పారు. హజ్రా నుంచి పార్క్ సర్కస్ మైదానం వరకు సర్వమత ర్యాలీ ఉంటుందని సీఎం మమతా బెనర్జీ తెలిపారు. ఆలయాలు, చర్చిలు, గురుద్వారాలను కవర్ చేస్తూ ఆ ర్యాలీ తీయనున్నట్లు ఆమె వెల్లడించారు.ఆ ర్యాలీలో పాల్గొనేందుకు అందర్నీ ఆహ్వానిస్తున్నట్లు మమతా బెనర్జీ చెప్పారు. ఆ రోజున తమ పార్టీకి చెందిన ప్రతి సభ్యుడు ప్రతి జిల్లాలోనూ మధ్యాహ్నం 3 గంటలకు ర్యాలీలు తీయనున్నట్లు సీఎం బెనర్జీ తెలిపారు. జనవరి 22వ తేదీన ప్రధాని మోదీ.. అయోధ్యలో జరగనున్న రామాలయ ప్రతిష్టానలో పాల్గొననున్న విషయం తెలిసిందే.

# నాసిన్ కేంద్రాన్ని ప్రారంభించిన మోడీ

## బెంగుళూరుకు సమీపంలోని అనంతలో ఏర్పాటు

## అయోధ్యతో దేశం రామమయంగా మారిందని వ్యాఖ్య

## రాముడు సుపరిపాలనకు ప్రతీక అన్న మోడీ

**అనంతపురం,జనవరి16(మరో ఉదయం):**



2 లో

# నాపై నమ్మకం ఉంచినందుకు కృతజ్ఞతలు

### ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా షర్మిల నియామకం

### కాంగ్రెస్ కు పునర్ వైభవం తీసుకొస్తానని ప్రకటన

### ప్రతి ఒక్క కాంగ్రెస్ సైనికుడితో కలిసి పనిచేస్తానని వెల్లడి

**మరో ఉదయం**

వైఎస్సార్ తెలంగాణ పార్టీ స్థాపించి, తెలంగాణ రాజకీయాల్లోకి ప్రవేశించిన వైఎస్ షర్మిల అనూహ్య రీతిలో ఇప్పుడు ఏపీ కాంగ్రెస్ చీఫ్ అయ్యారు. ఇటీవల తెలంగాణ ఎన్నికల సందర్భంగా బరిలో దిగకుండా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారు. ఆ తర్వాత కాంగ్రెస్ విజయం సాధించడం, షర్మిల కాంగ్రెస్ లో చేరడం, తన వైఎస్సార్ తెలంగాణ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేయడం తెలిసిందే. ఇవాళ, షర్మిలను ఏపీ కాంగ్రెస్ చీఫ్ గా నియమిస్తూ కాంగ్రెస్ హైకమాండ్ ప్రకటన విడుదల చేసింది. దీనిపై షర్మిల స్పందించారు."ఏపీ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని అప్పగించడం ద్వారా నాపై నమ్మకం ఉంచిన ఖర్గే గారికి, సోనియా గాంధీ గారికి, రాహుల్ గాంధీ గారికి, కేసీ వేణుగోపాల్ గారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఏపీలో కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం అందించేలా పూర్తి నిబద్ధతతో, చిత్తశుద్ధితో, విధేయతతో పనిచేస్తానని హామీ ఇస్తున్నాను. ఈ సందర్భంగా నేను మాణికం ఠాగూర్ గారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ప్రతి ఒక్క కాంగ్రెస్ సైనికుడితో కలిసి చేయి చేయి కలిపి పనిచేసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. అంతేకాదు, మాజీ పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు గారు, రాష్ట్రంలోని ఇతర కాంగ్రెస్ నేతలందరి మద్దతును కోరుకుంటున్నాను. వారందరి సహకారంతో నిర్దేశిత లక్ష్యాలను అందుకునేలా పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తాను" అంటూ షర్మిల ట్వీట్ చేశారు.



# మోడీ రాజకీయ కార్యక్రమంగా అయోధ్య

## అందుకే హాజరు కావడం లేదన్న రాహుల్

## - నాగాలాంట్ చేరుకున్న న్యాయయాత్ర

**న్యూఢిల్లీ,జనవరి16(మరో ఉదయం):**

రామ మందిర శంకుస్థాపన కార్యక్రమాన్ని బీజేపీ, ఆర్ఎస్ఎస్ సొంత పంక్షన్ లాగా నిర్వహిస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇది ప్రధాని మోదీ చుట్టూ తిరిగే ఓ రాజకీయ కార్యక్రమం అని తాము భావిస్తున్నామని చెప్పారు. అందువల్లే తాము ఈ కార్యక్రమానికి హాజరు కావడం లేదని తెలిపారు. భారత్ జోడో న్యాయ్ యాత్ర సందర్భంగా నాగాలాండ్ లో రాహుల్ పర్యటించారు. జనవరి 22న జరగనున్న రామ మందిర ప్రతిష్ఠాపన కార్యక్రమానికి కాంగ్రెస్ నేతలు హాజరుకాకపోవడంపై ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు.




మిగతా 2 లో

# పదవులు వస్తాయి.. పోతాయి

### ఎంతమంచిగా పనిచేశామన్నదే ముఖ్యం

### సర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళనంలో కెటిఆర్



**సిరిసిల్ల,జనవరి16(మరో ఉదయం):**

పదవులు వస్తాయి, పోతాయి, పదవిలో ఉన్నప్పుడు ఎంత మంచిగా పనిచేశారన్నదే ముఖ్యమంటూ ఎమ్మెల్యే కేటీఆర్ పేర్కొన్నారు. 2014 నుంచి మన రాష్ట్రానికి 82 అవార్డులు వచ్చాయనీ.. అవార్డులు వచ్చినందుకు గర్వపడుతున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. పదవిలో ఉన్నప్పుడు అన్ని విధాలా మంచిగా పనిచేశారు కాబట్టే, ప్రజలు కెసిఆర్ ముఖ్యమంత్రి కాలేదన్నది జీర్ణించుకోలేక పోతున్నారంటూ కేటీఆర్ వ్యాఖ్యానించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించిన కేటీఆర్.. స్థానిక బీఆర్ ఎస్ నేతలు,కార్యకర్తలను కలిశారు. సిరిసిల్లలో నిర్వహించిన సర్పంచ్‌ల ఆత్మీయ సత్కారం కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర ఎంతో కీలకమన్నారు. సర్పంచ్ లు చాలా కష్టపడి పని చేసి ఓడిఎఫ్ ప్లస్ గా రాష్ట్రంగా మార్చినందుకు సలాం చేస్తున్నా నన్నారు. పెండింగ్ బిల్లుల సమస్యపై సర్పంచ్‌ల తరుపున ప్రభుత్వంతో మాట్లా డడానికి తాము సిద్ధంగా ఉన్నా మని అన్నారు. పవర్‌లూమ్ వస్త్ర పరి శ్రమకు ప్రభుత్వం అండగా నిల వాలన్నారు. గత ప్రభుత్వ విధానాలను కొనసాగిస్తూనే కాంగ్రెస్ సర్కార్ మరిన్ని కార్య క్రమాలు చేపట్టాలని కేటీఆర్ సూచించారు. తెలంగాణ దళం.. తెలంగాణ గళం.. బీఆర్ఎస్ ఎప్పుడూ ప్రజల పక్షమేనన్నారు కేటీఆర్. బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులను సహించే ప్రసక్తే లేదన్నారు. ఇటీవల నాగర్ కర్నూల్ జిల్లా గంట్రావుపల్లిలో మాజీ జవాన్, బీఆర్ఎస్ కార్యకర్త మల్లేష్ హత్యను తీవ్రంగా ఖండించారు. అంతేకాదు గత ఆదివారం మల్లేష్ ఇంటికి వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందించారు మంత్రి జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ సీనియర్‌నేత మల్లు రవి. వ్యక్తిగత కక్షలతో జరిగిన హత్యను..రాజకీయ హత్యగా చూపే ప్రయత్నం చేస్తున్నారనీ.. ఆరోపించారు. కాగా.. మల్లేష్ హత్య ఘటనపై బీఆర్ఎస్ నేతలు డీజీపీకి ఫిర్యాదు చేశారు. మొన్న నాగర్ కర్నూల్ జిల్లా.. తాజాగా సిరిసిల్లలో కేటీఆర్ పర్యటనతో క్షేత్ర స్థాయిలో కార్యకర్తలకు భరోసాను ఇస్తూ.. లోకసభ

## ఇడి విచారణకు

# రాలేనన్న కవిత

**హైదరాబాద్,జనవరి16(మరో ఉదయం):**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో విచారణను వేగవంతం చేసిన ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ ఎమ్మెల్సీ కవితకు ఈడీ సమన్లు జారీచేసింది. జనవరి 16న విచారణకు హాజరు కావాలని నోటీసులలో పేర్కొంది. అయితే ఈడీ విచారణకు మంగళవారం హాజరు కావడం లేదంటూ ఎమ్మెల్సీ కవిత ఈడీకి లేఖ రాశారు. ఈ మెయిల్ ద్వారా ఈడీ అధికారులకు కవిత ముందస్తుగా సమాచారం ఇచ్చారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ మరోసారి నోటీసులు జారీ చేసింది. దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవితను ఈడీ మరోసారి విచారించనుంది. ఢిల్లీలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం16న విచారణకు రావాలని కవితకు జారీ చేసిన నోటీసులలో ఈడీ పేర్కొంది. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సహా ఆమ్ ఆద్మీ పార్టీ నేతల మెడకు చిక్కుకున్న ఈ ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవితను ఈడీ పలుమార్లు విచారించింది. తెలంగాణ ఎన్నికల సమయంలో కవితను అరెస్ట్ చేస్తారని సైతం ప్రచారం జరిగింది. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు సైతం ఈ కేసులో ఈడీ నాలుగోసారి నోటీసులు జారీ చేసింది. జనవరి 18న విచారణకు హాజరు కావాలని నోటీసులలో పేర్కొంది.గత మార్చి నెలలో ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత ఈడీ విచారణకు పలుసార్లు హాజరైంది.

## దావోస్‌లో పెట్టుబడుల

# ఆకర్షణేలి లక్ష్యం

## పలువురు ప్రముఖులతో సిఎం రేవంత్ చర్చలు

**హైదరాబాద్,జనవరి16(మరో ఉదయం):**




ఇన్వెస్ట్ ఇన్ తెలంగాణ పేరుతో చేపట్టిన క్యాంపెయిన్‌ను ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా తెలంగాణ ప్రభుత్వం విజయవంతంగా ప్రారంభించింది. సోమవారం దావోస్ చేరుకున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పలువురు ప్రముఖులతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించేందుకు ప్రయత్నాలు మొదలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కూడా ఉన్నారు. అధికారులు కూడా పర్యటనలో భాగమయ్యారు. అంతా కలిసి ప్రపంచ దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో సమావేశం కానున్నారు. దావోస్ చేరుకున్న వెంటనే రేవంత్ బృందం ఇథియోపియా డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ డెమెక్ హసెంటోతో సమావేసమైంది. పారిశ్రామిక అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ఎంచుకున్న రూట్ మ్యాప్ ఆయనతో చర్చించారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం ప్రెసిడెంట్ బోర్గ్‌బ్రెండేతో కూడా సమావేశమయ్యారు. ఇతర ప్రముఖులతో కూడా భేటీ అయ్యారు. తెలంగాణ ఏర్పడిన కొత్త ప్రభుత్వ ఆలోచనలు పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలమైన వాతావరణం సృష్టించడంలో చేపట్టబోయే కార్యక్రమాలు వివరించారు. స్విట్జర్లాండ్‌లోని జూరిచ్ విమానాశ్రయంలోనే ప్రవాసీ తెలంగాణ ప్రముఖులతో రేవంత్ టీం చర్చలు జరిపింది. సమ్మిళిత, సంతులిత అభివృద్ధి ద్వారా ప్రజలందరి పురోగతి కోసం నవ తెలంగాణ నిర్మాణంలో భాగమయ్యేందుకు వారంతా మొగ్గు చూపారని సిఎం రేవంత్ తెలిపారు.ఈ చర్చా గోష్టిలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు యురోపియన్ కమిషన్ ఆరోగ్య ఆహార కమిషనర్, జెనీవా వరల్డ్ ఎకనామిక్ ఫోరం సెంటర్ ఫర్ హెల్త్ అధినేత, ఆక్సియోస్ చీఫ్ ఎడిటర్, రువాండ ఐటీ మంత్రి, మయో క్లినిక్ సీఈవో, టకేడా ఫార్మా కంపెనీ సీఈవో పాల్గొంటారు.

మార్పు కోసం ...
మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

# సంపాదకీయం

## పల్లెల్లో సరదాగా సంక్రాంతి వేడుకలు !

సంక్రాంతి అంటేనే సరదా అన్న రీతిలో పండుగ సాగింది. ప్రజలంతా అష్టకష్టాలు పడి సొంతూళ్లకు వెళ్లి పండగ చేసుకున్నారు. గతంలో కరోనా భయాల మధ్య సాగిన పండగ ఇప్పుడు సరదాగా సాగింది.ఆధునిక జీవనాన్ని అలవాటు చేస్తోన్న పట్టణీకరణ...కార్పొరేటీకరణ దెబ్బకు పల్లెలు, అచ్చ తెలుగు సాంప్రదాయాలు కనుమరుగవుతున్న వేళ ప్రజలంతా గ్రామాలకు తరలి నిత్యంఉండే బాధలనుంచి ఉపశమనం పొందారు. సంక్రాంతి కర్షకుల పండగ. ఆరుగాలం కష్టించిన ఫలితాన్ని నట్టింట నింపుకునే పండుగ. ఈ పంటల పండుగను దేశంలోని అనేకచోట్ల అనేక పేర్లతో, ప్రాంతాల వారీగా విభిన్నమైన రీతుల్లో వైవిధ్యభరితంగా జరుపుకున్నారు. ప్రతి ఇల్లూ పచ్చని తోరణమై, వీధి వీధీ జన సందోహమై, ప్రతి హృదయం ఆనందాల హరివిల్లయి, పట్టణ ప్రజలంతా పల్లెలకు తరలడంతో ఆనందం వెల్లివిరిసింది. ఒకచోట చేరి సంతోషాల్ని కలబోసుకుని సంబరం చేసుకున్నారు. సంస్కృతిని ప్రతిబింబించేవి పండుగలే. ఈ పండుగలు, ఉత్సవాలు, జాతరలు, కొలుపులు మొదలైనవన్నీ మన సంస్కృతిలో భాగం. తెలుగునాట సంక్రాంతిని ముఖ్యమైన పండుగగా చెప్పుకోవచ్చు. తెలుగునాట సంక్రాంతి, తమిళనాడులో పొంగల్, కేరళలో 'ఓణం' ఇటువంటి పండుగే. కన్నడ, మరాఠీ ప్రజలు కూడా ఈ పండుగను ప్రత్యేకంగా జరుపుకుంటారు. ఇది పంటల పండుగ. పంట రైతు ఇంటికి చేరి ప్రతి ఇల్లు ధాన్యలక్ష్మితో కళకళలాడే సమయం ఇది. మొదటిరోజు భోగి, రెండవ రోజున సంక్రాంతి, మూడవ రోజున కనుమ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. సంక్రాంతి అంటే భోగి మంటలు, పాడిపంటలు, పిండి వంటలు మాత్రమే కాదు... రంగురంగుల ముగ్గులతో, పువ్వులు అలంకరించిన గొబ్బెమ్మలతో, హరిదాసు పాటలు, గంగిరెద్దుల ఆటలు, పతంగాల రెపరెపలు, కోడి పందేలు, కోలాటాలు, పిల్లల కేరింతలు, బంధు మిత్రుల పరామర్శలతో గ్రామాలు పంచరంగుల హరివిల్లుగా కనిపించింది. ఇళ్ల ముంగిట రంగురంగుల ముగ్గులతో స్వాగతం పలికాయి. గొబ్బిపాటల కోలాహలం, కోడిపుంజుల పోట్లాటలు, గంగెద్దుల హడావిడి తెలుగు లోగిళ్లలో సందడి చేశాయి. ఇకపోతే ఆంధ్రాలో కోడిపందాలు ఆగలేదు. తమిళనాట జల్లికట్టు ఆగలేదు. కేసులు, బైండోవర్లు,నిఘా మాటున కోడిపందాలు జోరుగా సాగాయి. కోడి పందాల మాటున కోట్లు చేతులు మారాయి. కోడిపందాలపై ఆంక్షలు ఉన్నా ప్రజలు తమకు నచ్చిన విధంగా పండగ చేసుకున్నారు. తెలంగాణలో మద్యం ఏరులై పారింది. పంతగుల జోరూ కొనసాగింది. పతంగులను ఎగరేయడం హైదరాబాద్‌లో కోలాహలంగా సాగింది. హైదరాబాద్ కైట్ ఫెస్టివల్ ఆనందంగా సాగింది. అయితే చైనా మంజాకు ఒక సైనికుడు, మరో ఇద్దరు పతంగులు ఎగరేస్తూ చనిపోవడం విషదంగా మిగిల్చింది. ఇక ఆంధ్రాలో మొత్తంగా రాజకీయ నేతలు కోరుకున్న విధంగా పందాలు సాగిన తీరుతో సంక్రాంతి ఎంజాయ్ చేశారు. ఏటా కోడిపందాల కోసం కోర్టుల చుట్టూ తిరిగే అవస్థ లేకుండా కోడి పందాలను జరుపుకున్నారు. ఇకపోతే కొందరికి సంక్రాంతి అంటే జూదం, తాగుడు, కోడిపందేలే అన్నట్టుగా ప్రజాప్రతినిధులే దగ్గరుండి నిర్వహించడమనే సంస్కృతి ఏయేటికాయేడు పెరుగుతోంది. పోలీసులు ఎంతగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నా కోస్తా బరుల్లో పందెం కోళ్ల కత్తులు దూశాయి. ఎట్టి పరిస్థితుల్లో కోడిపందేలు నిర్వహించేందుకు వీలులేదంటూ పోలీసులు చేసిన హెచ్చరికలు గాలిలో కలిసిపోయాయి. ప్రజాప్రతినిధుల అండతో కోడిపందేలు పెద్దఎత్తున చేపట్టారు. సంప్రదాయం ముసుగులో నిర్వహించిన పందేల్లో వేలాది కోళ్లు నేలకొరిగాయి. ఇదే సందర్భంలో పందెంరాయుళ్లు చెలరేగిపోయారు. పందాల్లో కోట్లు చేతులు మారాయి. వీటి ప్రాంగణాల్లోనే ఏర్పాటు చేసిన గుండాట, పేకాట యథేచ్ఛగా కొనసాగింది. బరుల చెంతనే మద్యం ఏరులై పారింది. ముందుగా అనుకున్న

ప్రాంతాల్లోనే కోడి పందాలు నిర్వహించిన పందెంరాయుళ్లు ఈసారి రాత్రికి రాత్రే కొత్త బరులను ఏర్పాటు చేసుకోవడం విశేషం. ఈ బరుల్లో కోడి పందేలను కొందరు ప్రజాప్రతినిధులు స్వయంగా పర్యవేక్షించడం గమనార్హం. పలువురు ప్రజాప్రతినిధులు, నేతలు పందాలను వీక్షించారు. వందలాదిగా తరలివచ్చిన కార్లు, వేల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు, జనంతో తిరునాళ్ల వాతావరణం నెలకొంది. మినీస్టేడియం తరహాలో బరి చుట్టూ గ్యాలరీ ఏర్పాటు చేసుకుని మరీ పందాలను నిర్వహించారు. వీఐపీలు, వీవీఐపీలకు ప్రత్యేక గ్యాలరీలను కేటాయించారు. పలువురు మహిళలు సైతం ఇక్కడ పందేలను వీక్షించగా వారి కోసం ప్రత్యేకంగా గ్యాలరీ ఏర్పాటు చేశారు. పందాలను వీక్షించేందుకు వచ్చిన ముఖ్యులకు ఆతిథ్యం ఇచ్చేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని నియమించారు. ఇక కార్లు, ఇతర వాహనాల పార్కింగ్ కోసం ఖాళీ స్థలాలను సిద్ధం చేశారు. బరితో పాటు పార్కింగ్ స్థలాల్లో బందోబస్తు కోసం ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బందిని నియమించారు. ఇక తమిళనాడుతో జల్లికట్టు పోటీలు వైభవంగా మొదలయ్యాయి. మధురై కేంద్రంగా ఈ సంప్రదాయక్రీడ నిర్వహణకు అడ్డులేకుండా పోయింది. ప్రజాప్రతినధులే ఈ సంప్రదాయ క్రీడా పోటీలను ప్రారంభించగా పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన యువకులు ఉత్సాహంతో తిలకించారు. మొత్తంగా మూడురోజులు మజాగా గడిపారు.

## చందన లో ముగ్గురు పోటీలకు అనూహ్య స్పందన

**యాడికి,జనవరి 15,మరో ఉదయం :**



**మండలంలోని**

చందన గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని లయన్స్ , లియో క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా నిర్వహించారు .దాదాపు 75 మంది ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. సంక్రాంతి పండుగ ఆవశ్యకతను తెలియజేస్తూ పోటీలలో పాల్గొన్న మహిళలు ఒక్కొక్కరు మన దేశ సంస్కృతి,సాంప్రదాయాలను,వ్యవసాయ రంగం గురించి, పాడి పంటల గురించి వారి వారి ముగ్గుల ద్వారా అందంగా తెలియజేశారు. లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ రవి కుమార్ రెడ్డి మాట్లాడుతు మునుముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసుకొని అందరూ కలిసికట్టుగా సంతోషంగా ఉండాలని కోరారు. ప్రతి సంవత్సరం లాగే నిదనాడు రామకృష్ణ వారి తండ్రి రామాంజనేయులు, చేతుల మీదుగా పారిశుద్ధ్య మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. అనంతరము ముగ్గుల పోటీలలో గెలుపొందిన మొదటి విజేతకు సర్పంచు కుమారుడైన గుర్రం రామాంజనేయులు చేతుల మీదుగా పట్టుచీరను, రెండవ బహుమతిని న్యూ వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ రామకృష్ణ చేతులు మీదుగా పట్టుచీరను, మూడవ బహుమతిని జూటూరు హరినాథ్ రెడ్డి చేతులు మీదుగా పట్టుచీరను, నాలుగవ బహుమతిని సింగర రంగనాయకులు చేతుల మీదుగా పట్టుచీరను బహుకరించారు. అలాగే పోటీలలో పాల్గొన్న వారందరికీ కూడా బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ సత్యనారాయణ, డిస్ట్రిక్ట్ చైర్మన్ కుల శేఖర్ నాయుడు, రీజినల్ సెక్రటరీ ఇస్మాయిల్, మురళీకృష్ణ, నాగరాజు,ప్రవీణ్,రవి కిరణ్,నరేష్, గంగరాజు,ఆర్టీసీ రామంజి నేయులు, అశోక్ రెడ్డి,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## ఆనారోగ్యంతో వృద్ధుడు ఆత్మహత్య

**యాడికి, జనవరి 15,మరో ఉదయం :**

యాడికి పట్టణంలోని కోన రోడ్డు ఆంజనేయస్వామి కాలనీలో నివాసం ఉంటున్న లక్ష్మి శెట్టి నారాయణస్వామి( 65 ) అనే వృద్ధుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోన్నారు. వివరాల మేరకు..... గత కొద్ది రోజుల క్రితం నుండి కిడ్నీ వ్యాధితో బాధపడుతుండేవారని,ఈ బాధను భరించలేక ఆత్మహత్య చేసుకోన్నాడని తెలిపారు. భార్య నాగలక్ష్మి, ఇద్దరు ఆడపిల్లలు, ఒక కొడుకు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకోని మృతదేహాన్ని పంచనామా కోసం ఆస్పత్రికి తరలించారు.



## పిన్నేపల్లి లో వికలాంగునికి వీల్చేరు పంపిణీ

**యాడికి , జనవరి 16,మరో ఉదయం :**

మండలం పిన్నెల్లి గ్రామం ముందు మహేంద్ర అనే వికలాంగునికి వీల్చరు చేరును మంగళవారం బహుకరించారు. జెసి ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు గోపాల్ రెడ్డి సూచనల మేరకు బొట్టు శేఖర్ , పెయింటర్ విజయ్ ,మధు రాజు, చంద్ర సౌజన్యంలో బహుకరించారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు జేసీ సేవ సంఘం మరిన్ని కార్యక్రమాలు చేయాలన్నారు.బాధితుడు కృతజ్ఞతలు తెలిపారు.ఈయన తో పాటు పలువురు పాల్గోన్నారు.



## నాసిన్ కేంద్రాన్ని ప్రారంభించిన మోడీ

మొదటి పేజీ తరువాయి

నేషనల్ కస్టమ్స్, పరోక్ష పన్నులు, నార్కోటిక్స్ అకాడమీ (నాసిన్)ను ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించారు. శ్రీసత్యసాయి జిల్లాలోని గోరంట్ల మండలం పాలసముద్రం సమీపంలో 44వ జాతీయ రహదారికి ఆనుకుని 503 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ శిక్షణ కేంద్రాన్ని రూ.541 కోట్లతో నిర్మించారు. ఈ కార్యక్రమంలో ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, సీఎం జగన్, పలువురు మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. బెంగళూరు ఎయిర్ పోర్టు నుంచి ఈ అకాడమీకి గంట సేపట్లో చేరుకునేంత దూరం ఉంటుంది. ఐఏఎస్‌లకు ముస్సోరి, ఐపీఎస్‌లకు హైదరాబాద్ లో శిక్షణ ఇచ్చే తరహాలోనే ఇండియన్ రెవెన్యూ సర్వీసెస్ (ఐఆర్ఎస్)కు ఎంపికైన వారికి ఈ నాసిన్ లోనే ట్రైనింగ్ ఇస్తారు. నాసిన్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ నిర్మాణానికి కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవానికి జరుగుతున్న సన్నాహకాల మధ్య, దేశమంతా ఇప్పుడు రామమయం అయిపోయిందని భారత ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మహాత్మా గాంధీ కూడా రామరాజ్యం గురించి మాట్లాడేవారని గుర్తు చేశారు. రామ్‌లల్లా దీక్షకు ముందు 11 రోజుల పాటు నిరాహార దీక్ష చేస్తున్నానని ప్రధాని మోదీ తెలిపారు. రాముడి జీవిత పరిధి, అతని స్ఫూర్తి, విశ్వాసం భక్తి పరిధిని మించినవన్నారు. రాముడు సాంఘిక జీవితంలో సుపరిపాలనకు ఒక ప్రతీక అని, అతను యావత్ దేశానికి గొప్ప ప్రేరణగా మారగలడని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ సమయాన్ని వృథా చేయకుండా పనులు పూర్తి చేస్తారనే నమ్మకం ఉందని, ఖర్చు తక్కువగా ఉంటుందని భగవంతుడు భరత్‌తో చెప్పాడన్నారు. గత కొన్నేళ్లుగా, మా ప్రభుత్వం ఖర్చుపై దృష్టి పెట్టిందని తెలిపారు. రామరాజ్యం మన అందరికీ ఆదర్శప్రాయం అన్న మోదీ.. రామరాజ్యం సుపరిపాలన నాలుగు స్తంభాలపై నిలిచిందని తెలిపారు. ఈ నాలుగు స్థంభాలు ఏ మాత్రం నిర్భయంగా తలలు పట్టుకుని నడవగలవు, ఎక్కడ ప్రతి పౌరుడిని సమానంగా చూస్తావో, ఎక్కడ బలహీనులకు రక్షణ ఉంటుందో, అక్కడ మతం అంటే కర్తవ్యం ప్రధానం అన్నారు. అధర్మంగా వచ్చే పదవులు అక్కర్లేదు అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. దేశంలో రామరాజ్యం నడుస్తోందని తెలిపారు. రాముడి మార్గంలో నడిస్తే దేశం భవిష్యత్తు బాగుటుందన్నారు. అలాగే అంతర్జాతీయ స్థానంలో భారత వాణిజ్యం విధానానికి మంచి పేరుందన్న మోదీ, ఈజ్ ఆఫ్ డూయిండ్‌కి నాసిన్ లాంటి సంస్థలతో చాలా ప్రయోజనం ఉంటుందన్నారు. మన అధికారులు కూడా రాముడిని ప్రేరణగా తీసుకోవాలని సూచించారు. జీఎస్టీ రూపంలో దేశానికి కొత్త ఆధునికతను అందించామని ప్రధాని మోదీ అన్నారు. పన్నుల విధానంలో దేశంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. 7 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇచ్చామని, దీని వల్ల దాదాపు రూ.2.5 లక్షల కోట్ల పన్ను ఆదా అయిందన్నారు. నేడు, దేశంలోని పన్ను చెల్లింపుదారు తన పన్ను సక్రమంగా ఉపయోగపడుతుందని, అందుకే ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి పన్ను చెల్లిస్తున్నారన్నారు. పన్నుల రూపంలో ప్రజలు చెల్లించే ప్రతీ పైసా సంక్షేమానికి ఖర్చు చేస్తున్నామని మోదీ స్పష్టం చేశారు. సుపరిపాలన అంటే ఇదేనన్నారు. 2014 వరకు రూ.2లక్షల వరకు పన్ను మినహాయింపు ఉందని, ఇప్పుడు ఆ మినహాయింపుని రూ.6లక్షలకు పెంచామన్నారు. దేశంలో మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి ప్రజల సంఖ్య పెరుగుతోందన్నారు. ఇదిలావుంటే, పాలసముద్రం సమీపంలో 503 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో నాసిన్ శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పుతున్నారు. అత్యంత భద్రత నడుమ కొనసాగే విధంగా నిర్మాణం పూర్తి చేశారు. బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయానికి ఇక్కడి నుంచి గంటలో చేరుకునేంత దూరం ఉండటం కలిసొచ్చే అంశం. ఐఏఎస్, ఐపీఎస్‌లకు, ఐఆర్ఎస్‌లకు ఎంపికైనవారికి ఇక్కడ శిక్షణ ఇస్తారు. నాసిన్ పరిసరాల్లో పూర్తిగా సోలార్ సిస్టం కూడా ఇప్పటికే సిద్ధం చేశారు. శిక్షణలో భాగంగా అవసరమైన విమానాన్ని తీసుకొచ్చారు. అంతేకాదు నాసిన్ కోసం ప్రత్యేక రైల్వేలైన్ నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. సత్యసాయి జిల్లాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటనలో భాగంగా తొలుత భారీ భద్రత మధ్య ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి శ్రీ దుర్గా పాపనాశేశ్వర వీరభద్ర స్వామి ఆలయానికి మోదీ చేరుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణ కుంభాల ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి స్వాగతం పలికారు. వీరభద్రేశ్వర స్వామికి ప్రధానమంత్రి మోడీ చేతుల మీదుగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీతా అపహరణ ఘట్టాన్ని తోలుబొమ్మల ఆట ద్వారా ప్రదర్శించారు. తోలుబొమ్మలాటను వీక్షించిన నరేంద్ర మోడీ సీత రామస్వామి నామస్మరణ చేస్తూ కూర్చున్నాడు. ఆలయంలో గల వీరభద్ర స్వామి, దుర్గాదేవి, ఏడు శిరస్సుల నాగేంద్రుడు, ఏకశిలా నంది విగ్రహం, వేలాడే స్తంభం, విరుపన్న రక్త చాయలు, అర్ధాంతంగా ఆగిన కళ్యాణ మండపం, సీత దేవి పాదం, నాట్య మండపంలో రాతి స్తంభాల పై చెక్కిన వివిధ రూపాల దేవతామూర్తుల శిల్పాలను ప్రధానమంత్రి మోడీ వీక్షించారు. భారతదేశంలో ఉన్న ప్రముఖ దేవాలయాల్లో లేపాక్షి దేవాలయం చాలా అద్భుతంగా ఉందని ఇక్కడ ఉన్న చిత్ర ,శిల్పాలు చూడడానికి చూడముచ్చటగా ఉన్నాయని ఆలయ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ కనపరస్తానని ప్రధానమంత్రి మోడీ పేర్కొన్నారు. ఆలయం వెలుపలికి వచ్చిన అనంతరం ప్రధానమంత్రి మోడీ ప్రజలకు అభివాదం తెలియజేస్తూ పెనుగొండ నియోజకవర్గం పాలసముద్రం గ్రామంలోని నాసిక్ అకాడమీ ప్రారంభించేందుకు బయలుదేరారు.

మొదటి పేజీ తరువాయి

## మోడీ రాజకీయ కార్యక్రమంగా అయోధ్య

రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర నాగాలాండ్‌కు చేరుకుంది. నాగాలాండ్ రాజధాని కోహిమాలో యాత్ర చేపట్టారు. రామమందిరం ప్రారంభోత్సవంపై ఆయన తొలిసారి స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన రాజకీయ కార్యక్రమం అని , బీజేపీ-ఆర్ఎస్ఎస్ కలిసి చేస్తున్న ఫంక్షన్‌కు తాము అందుకే వెళ్లడం లేదన్నారు రాహుల్. తమకు అన్ని మతాలు సమానమేనని స్పష్టం చేశారు. హిందూ మతపెద్దలు కూడా ఈ కార్యక్రమానికి వెళ్లడం లేదన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. అయోధ్యలో జరగనున్న ఈ కార్యక్రమాన్ని పూర్తిగా ప్రధాని నరేంద్ర మోదీ రాజకీయ కార్యక్రమంగా మార్చారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈశాన్య రాష్ట్రం నాగాలాండ్‌లోని కోహిమాలో విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రామ మందిర ప్రారంభోత్సవానికి సంబంధించిన కార్యక్రమానికి సంబంధించి హిందూ మతానికి చెందిన ముఖ్యమైన వ్యక్తులు కూడా ప్రశ్నలు లేవనెత్తారని అన్నారు. ఈ కార్యక్రమం ఎన్నికలకు సంబంధించినదిగా మారింది. అటువంటి పరిస్థితిలో, కాంగ్రెస్ అధ్యక్షుడు వెళ్ళకూడదని నిర్ణయించు కున్నారు. మేము అన్ని మతాలను గౌరవిస్తాము. అయితే మా పార్టీ, కూటమి నుంచి వెళ్లాలనుకునే వారు అక్కడికి వెళ్లవచ్చు అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. కాంగ్రెస్ భారత్ జోడో న్యాయ్ యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ అయోధ్యకు వెళ్లబోనని సైగల ద్వారా స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ జోడో న్యాయ్ యాత్ర కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం అయోధ్య న్యాయ యాత్ర మార్గంలో లేదు. బీజేపీని ఎదుర్కోవడానికి భారత కూటమి పూర్తిగా సిద్ధంగా ఉందని రాహుల్ గాంధీ ప్రకటించారు. భారత్ జోడో న్యాయ్ యాత్ర అనేది భావజాల ప్రయాణం. భారత కూటమి ఎన్నికల్లో బాగా పోరాడి విజయం సాధిస్తుందన్నారు. న్యాయ యాత్ర సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం, కుల గణన వంటి అనేక సమస్యలను పరిష్కార మార్గంగా ఈ యాత్ర కొనసాగుతుందన్నారు. పశ్చిమ బెంగాల్‌లో భారత కూటమి పొత్తుపై స్పందించిన రాహుల్.. 'మేము బెంగాల్‌లోని మా మిత్రపక్షాలతో చర్చిస్తున్నాము, ప్రస్తుతం సీట్ల పంపకంపై చర్చలు జరుగుతున్నాయి. ఇందులో ఎటువంటి చిక్కు లేదు. అయితే, కొన్ని రాష్ట్రాల్లో సమస్య ఉందని ఆయన అంగీకరించారు. హింస జరిగిన తర్వాత కూడా ప్రధాని మోదీ ఈశాన్య ప్రాంతంలోని మణిపూర్‌కు వెళ్ళకపోవడంపై రాహుల్ తప్పుబట్టారు. నాగాలాండ్‌కు ఇచ్చిన హామీ కూడా నెరవేరలేదన్నారు. ఇదిలావుంటే, అయోధ్య రామాలయం ప్రారంభమయ్యే జనవవరి 22వ తేదీన రాహుల్ జోడో యాత్ర అసోం చేరుకుంటుంది. గౌహతి లోని శివాలయంలో రాహుల్ ఆ రోజు ప్రత్యేక పూజలు చేస్తారు. మరోవైపు రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి బీజేపీని ఓడిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మిత్రపక్షాలతో సీట్ల పంపకాల చర్చలు సానుకూలంగా జరుగుతున్నాయన్నారు. కూటమిలోని చిన్న చిన్న సమస్యలు పరిష్కారమవుతాయని, తాము కలసికట్టుగా విజయం సాధిస్తామని విశ్వసిస్తున్నట్లు తెలిపారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం పోరాడేందుకే ఈ యాత్ర చేపట్టినట్లు వెల్లడించారు. జనవరి 14న మణిపూర్‌లోని తౌబాల్‌లో ప్రారంభమైన యాత్ర సోమవారం సాయంత్రం నాగాలాండ్‌కు చేరుకుంది. అయోధ్యలో జనవరి 22న రామ మందిర ప్రతిష్ఠాపన జరగనుంది. వేడుకకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రధాని మోదీ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి హాజరు కావాలని పలువురు సినీ రాజకీయ ప్రముఖులకు ఆహ్వానాలు అందాయి.

# ఆర్టీసికి కలసివచ్చిన సంక్రాంతి రద్దీ

## ఒక్కరోజే 12 కోట్ల ఆదాయం రాక

## 9కోట్లు దాటిన మహిళల జీరో టిక్కెట్లు

**హైదరాబాద్,జనవరి16 (మరో ఉదయం):**

సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలు భారీ సంఖ్యలో తమ సొంతూళ్లకు తరలివెళ్లారు. విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు కూడా వెళ్లిపోయారు. ప్రజలు తమ సొంతూళ్లకు వెళ్లేందుకు టీఎస్ ఆర్టీసీ బస్సులను వినియోగించుకున్నారు. 13వ తేదీన 52.78 లక్షల మంది ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. దీంతో ఆర్టీసీకి ఆ ఒక్కరోజే రికార్డు స్థాయిలో రూ. 12 కోట్ల ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. మరో వైపు మహిళలకు జారీ చేసే జీరో టికెట్లు 9 కోట్లు దాటినట్లు తెలిపారు. ఈ నెల 11న 28 లక్షల మంది, 12న 28 లక్షల మంది, 13న 31 లక్షల మంది ఉచిత ప్రయాణాన్ని వినియోగించుకున్నట్లు పేర్కొన్నారు. పండుగ సమయంలో ప్రయాణించే మహిళల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉంటుందని ముందే గ్రహించిన ఆర్టీసీ.. అందుకు తగ్గ ప్రణాళికలు సిద్ధం చేసింది. ముందుగా 4,484 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని భావించింది. కానీ ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండటంతో ఈ నెల 11, 12, 13 తేదీల్లోనే 4,400 ప్రత్యేక బస్సులను నడిపినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు మొత్తంగా 6,261 ప్రత్యేక బస్సులను నడిపినట్లు వివరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రయాణికుల్ని వారి గమ్యస్థానాలకు చేర్చినట్లు అధికారులు స్పష్టం చేశారు. నష్టాలతో నడుస్తున్న ఆర్టీసీకి సంక్రాంతి పండుగ సీజన్ లాభాలను తెచ్చిపెట్టింది. ఉన్నత చదువులు, ఉద్యోగాల రీత్యా హైదరాబాద్ స్థిరపడిన పలువురు పండుగ సందర్భంగా తమ స్వస్థలాలకు తరలి రావడంతో ఆదాయం భారీగా సమకూరిందని సమాచారం. విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించడంతో కళాశాలల్లో చదువుకునే యువతీ యువకులు కూడా తమ సొంత గ్రామాలకు తరలిచ్చారు. ఉద్యోగాలు చేసే వారు కూడా జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చేరుకున్నారు. ముందస్తు రిజర్వేషన్ చేసుకుని ఆర్టీసీలో ప్రయాణించారు. అయినా సీట్లు దక్కని చాలా మంది ప్రైవేట్ ట్రావెల్స్ ఆశ్రయించారు. ఇదే అదనుగా భావించి రోజూ వారీ ఛార్జీల కంటే ప్రైవేట్ వాహనాల యాజమాన్యాలు ప్రయాణికుల నుంచి అధిక ఛార్జీలు వసూలు చేయడంతో వారికి కూడా బాగా కలసి వచ్చింది. సంక్రాంతి పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ అధికారులు ఆదిలాబాద్ ఆర్టీసీ రీజియన్ పరిధిలోని ఆదిలాబాద్, ఉట్నూర్, నిర్మల్, భైంసా, ఆసిఫాబాద్, మంచిర్యాల డిపోల నుంచి రెగ్యులర్ నడిపే బస్సులతో పాటు అదనపు సర్వీసులను నడిపారు. రెగ్యులర్ నడిచే బస్సులతో పాటు అదనంగా ఏర్పాటు చేసిన బస్సులతో సౌకర్యం కల్పించారు. దీంతో ఆర్టీసీకి సంక్రాంతి పండుగ రోజుల్లో భారీగా ఆదాయం సమకూరింది. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని ఆరు డిపోల నుంచి హైదరాబాద్ నుంచి ప్రతి రోజూ నడిచే బస్సులతో పాటు అదనపు బస్సులను ఏర్పాటు చేశారు. సంక్రాంతి పండుగ ముగిసిన అనంతరం 16తేదీ మంగళవారం నుంచి 20తేదీ వరకు ప్రయాణికు లను హైదరాబాద్ చేరవేసేందుకు కూడా అదనపు సర్వీసులను నడుపుతున్నారు. హైదరాబాద్ నుంచి వివిధ జిల్లాలకు బస్సులు నడుస్తాయి. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అప్పటికప్పుడు అదనపు బస్సులు నడిపారు. వీటితో పాటు ఆంధ్రప్రదేశ్ జిల్లాలకు వెళ్లేందుకు కూడా ప్రత్యేక బస్సులు వేశారు. ఆన్‌లైన్ రిజర్వేషన్ సదుపాయాన్ని కల్పించారు. ఆర్టీసీ బస్ స్టేషన్లు ప్రయాణికులతో కిటకిటలాడు తుండడంతో సంక్రాంతి పండుగ రోజుల్లో అధికంగా ఆదాయం సమకూరిందని సమాచారం. సంక్రాంతి పండుగ సీజన్ దృష్టిలో ఉంచుకొని ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు ఛార్జీలను అమాంతం పెంచారు. ఆర్టీసీ సంస్థకు వస్తున్న నష్టాలను దృష్టిలో ఉంచుకొని అదనపు బస్సులకు ఛార్జీలు పెంచకుండా ఆదాయాన్ని రాబట్టుకున్నారు. ప్రైవేట్ సంస్థలకు భారీగా ఆదాయం సమకూర్చింది.

# శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు

## రెండురోజులు భారీగా తరలివచ్చిన నగరవాసులు

## ఆకట్టుకున్న బసవన్నలు, హరిదాసుల సంకీర్తనలు

**హైదరాబాద్,జనవరి16 (మరో ఉదయం):**


పల్లె సొగసులు... ప్రకృతి అందాలతో నగర ప్రజలకు ఓ గ్రామీణ ప్రాంతంగా ఆకట్టుకుంటున్న శిల్పారామంలో సంక్రాంతి సందడి నగరవాసులను ఆకట్టుకుంది. పల్లెలకు వెళ్లలేకపోయిన పట్టణవాసులు సంక్రాంతి వేడుకలను ఇక్కడ ఆస్వాదించారు. భోగి మంటలు, రంగురంగుల రంగవల్లికలతో శిల్పారామం స్వాగతం పలుకింది. బసవన్నల నృత్యాలు, హరిదాసుల సంకీర్తనలతో సందడి సందడిగా మారింది. సోమ,మంగళవారాల్లో శిల్పారామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శిల్పారామం లో ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. రాత్రి వరకు గంగిరెద్దు విన్యాసాలు హైలెట్‌గా నిలిచాయి., ఓ పక్క నగర వాసులు పల్లెటూర్లకు బయల్దేరి వెళ్లారు. దీంతో నగరంలో ఉన్న ప్రలకు శిల్పారామం సంక్రాంతి సంబరాలను చేరువ చేసింది. నగరంలో ఉండే తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాన్ని కాపాడేందుకు శిల్పారామం సొసైటీ వారు పల్లెవాతావరణం తలపించేలా ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రకృతి పర్యావరణ, సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన శిల్పారామంలో ఉదయం 11గంటల నుంచి గంగిరెద్దుల నృత్యాలు, హరిదాసుల సంకీర్తనలు, బుడగ దేవర నృత్యాలు, బుడబుక్కల వేషధారణలు ఆకట్టుకున్నాయి. సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా మెదక్, రంగారెడ్డి జిల్లాల కళాకారులు గంగిరెద్దులతో పలు విన్యాసాలు చేయించి సందర్శకులను ఆకట్టుకుంటున్నారు. సంక్రాంతి ముగ్గులు అందరి మనస్సులు దోచుకున్నాయి. భారీగా పిల్లా పాపలతో తరలిచ్చిన ప్రజలు ఎంజాయ్ చేశారు. నగరం నలుమూలల నుంచి వచ్చే సందర్శకులతో శిల్పారామం కిటకిట లాడింది. శనివారం భోగి, ఆదివారం సంక్రాంతి సందర్భంగా పెద్దసంఖ్యలో తరలివచ్చారు. దీంతో సైబర్‌టవర్ నుంచి హైటెక్స్ కమాన్ వరకు రోడ్డుకు ఇరువైపులా వాహనాలు పార్కు చేశారు. దీంతో శిల్పారామంలో ఎక్కడిక్కడే వాహనాలు రోడ్లపై నిలిచిపోవడంతో ఇబ్బం దులు పడ్డారు. హైటెక్ సిటీలోని శిల్పారామానికి జనాలు క్యూ కట్టారు. శిల్పారామంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుండటంతో ప్రజలు భారీగా తరలివచ్చారు. పల్లె వాతావరణంతో అక్కడ సంక్రాంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. గంగిరెద్దులు విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తున్నాయి. పండగ ప్రత్యేకతలు పిల్లలకు తెలిసేలా కార్యక్రమాలు రూపొందించారు. వీటిని చూసేందుకు జనం భారీగా తరలివస్తున్నారు. దీంతో శిల్పారామానికి వచ్చే రహదారులన్నీ ట్రాఫిక్ జామ్ అయ్యాయి. శిల్పారామానికి వచ్చి వెళ్లే రూట్లలో కిలో మీటరు కొద్దీ వాహనాలు నిలిచిపోవడంతో జనాలు ఇబ్బందులు పడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలతోపాటు హైదరాబాద్ నగరంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా కొనసాగాయి. సంక్రాంతి సంబురాల్లో భాగంగా శిల్పారామంలో గంగిరెద్దుల విన్యాసాలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. కూచిపూడి, భరతనాట్యం, సాంస్కృతిక కార్యక్రమాలు, హరిదాస్ కీర్తనలతో నగరంలోని శిల్పారామం మార్మోగిపోయింది. సంక్రాంతి వేడుకల్లో పాల్గొని.. సాంస్కృతిక కార్యక్రమాలు చూసేందుకు నగరవాసులు పెద్ద సంఖ్యలో శిల్పారామానికి తరలివచ్చారు. వినీలాకాశంలో రివ్వున ఎగిరే పతంగులు గల్లీల్లోనూ ఎగిరాయి.

# బిజెపితో అంటకాగే పార్టీలకు దూరం

## ఎట్టి పరిస్థితుల్లోనూ వాటితో కలసి పనిచేయం

## సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు స్పష్టీకరణ

**ఒంగోలు,జనవరి16(మరో ఉదయం):**



బీజేపీకి మద్దతు ఇచ్చే పార్టీలతో మాకు పొత్తు ఉండదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు స్పష్టం చేశారు. దేశంలో రాష్ట్రంలో సిపిఎం ఇదే విధానంతో ముందుకు సాగుతోందని అన్నారు. దేశ వ్యాప్తంగా మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆయన ప్రకాశంలో మీడియాతో మాట్లాడుతూ మతం పేరుతో దేశాన్ని చీల్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని, బీజేపీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఇతర పార్టీలతో సంప్రదింపులు జరిపి పొత్తులపై నిర్ణయం తీసుకుంటామన్నారు. 36 రోజులుగా అంగన్‌వాడీ ల సమ్మె కొనసాగుతున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో విమర్శించారు. అంగన్‌వాడీ సిబ్బంది పట్ల ప్రభుత్వం అమానుషంగా ప్రవర్తిస్తోందని ఆరోపించారు. 2023లో మూడు నెలల పాటూ పాలు, గుడ్లు ప్రభుత్వం సరఫరా చేయలేదని, ఆ రోజు ప్రభుత్వానికి ఎస్మా గుర్తుకు రాలేదా?... ప్రభుత్వంపై ఎస్మా పెట్టాలి కదా అని అన్నారు. తెలంగాణా కంటే ఎక్కువ జీతం ఇస్తానని చెప్పి సీఎం జగన్ మాట తప్పారన్నారు. భూరక్ష చట్టం రైతులకు, పేద మధ్య తరగతి ప్రజలకు తీవ్ర నష్టం కలిగిస్తోందన్నారు. భూరక్ష చట్టంపై న్యాయవాదులు చేస్తున్న ఆందోళనకు సీపీఎం మద్దతు ఉంటుందని శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

# కనుమరోజూ కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె

**గుంటూరు,జనవరి16(మరో ఉదయం):**

అంగన్వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 36వ రోజుకు చేరింది. మంగళగిరి అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో అంగన్వాడీలు కనుమ పండుగను జరుపుకున్నారు. సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, సిఐటియు పట్టణ కార్యదర్శి వై కమలాకర్, అంగన్వాడి యూనియన్ నాయకులు హేమలత, మేరీ రోజమ్మ, ఆదిలక్ష్మి, ఉష, స్వర్ణ, సుజాత, సునీత పాల్గొన్నారు.

# మధురలో శ్రీకృష్ణజన్మస్థానం కేసు

## సర్వే ఆదేశాలపై సుప్రీం స్టే విధింపు

**న్యూఢిల్లీ,జనవరి16(మరో ఉదయం):**

ఉత్తరప్రదేశ్‌లోని మధురలో ఉన్న షాహి ఈద్గా మసీదులో సర్వే చేపట్టేందుకు సుప్రీంకోర్టు అనుమతి నిరాకరించింది. సర్వే కోసం కమిషనర్‌ను నియమించాలని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీం స్టే ఇచ్చింది. శ్రీకృష్ణుడి జన్మస్థలంలో మసీదును నిర్మించినట్లు కొందరు పిటీషనర్లు కేసు దాఖలు చేసిన విషయం తెలిసిందే. లక్నోకు చెందిన అడ్వకేట్ రంజనా అగ్నిహోత్రి 2020లో ఆ కేసును దాఖలు చేశారు. 13.37 ఎకరాల వివాదాస్పద స్థలంలో మసీదును నిర్మించినట్లు ఆరోపించారు. అక్కడే కట్రా కేశవ్ దేవ్ ఆలయం ఉన్నది. ఈ స్థలంలోనే కృష్ణుడు జన్మించిన చెరశాల ఉన్నట్లు పిటీషన్‌లో వాదించారు. ఈద్గాలో సర్వే చేపట్టాలని హిందువులు వేసిన పిటీషన్‌ను ముస్లింలు వ్యతిరేకించారు. శ్రీకృష్ణ జన్మభూమి అంశంపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. అలహాబాద్ హైకోర్టు ఆదేశాలపై సుప్రీం కోర్టు స్టే విధించింది. మధురా షాహీ ఈద్గా మసీదులో సర్వేకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అలహాబాద్ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టు పిటిషన్లు వేశారు. ఆర్కియాలజీ నిపుణులతో సర్వే జరపాలని సుప్రీం తీర్పు వెల్లడించింది. మధురలో దాదాపు 13.37 ఎకరాల భూమిలో ఉన్న శ్రీకృష్ణ ఆలయాన్ని కూల్చివేసి మొఘల్ చక్రవర్తి ఔరంగాజేబు షాహీ ఈద్గా మసీదును నిర్మించాడని గతంలో హిందూ తరపున పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ స్థలాన్ని శ్రీ కృష్ణ విరాజ్‌మాన్‌కు చెందినదిగా ప్రకటించాలని హిందూ సంస్థలు కోరాయి. మరోవైపు మసీదు ప్రాంతాన్ని కూల్చివేయవద్దని పిటిషన్లు దాఖలయ్యాయి. షాహీ ఈద్గా మసీదు లోపలి భాగంలో హిందూ దేవాలయాల చిహ్నాలు ఉన్నాయని హిందూ సంస్థలు డిమాండ్ చేస్తున్నాయి. శ్రీకృష్ణుడు జన్మించినప్రదేశంలో మసీదును నిర్మించారని హిందూ సంస్థలు వాదిస్తున్నాయి. దీనిపై సర్వే చేపట్టాలని చాలా సంవత్సరాలుగా డిమాండ్లు వచ్చిన విషయం తెలిసిందే.

# యదేఛ్చగా కోడి పందాలు

## కత్తులు దూసిన కోళ్లు

**విజయవాడ,జనవరి16(మరో ఉదయం):**

సంక్రాంతి వేళ ఎపిలోని కోస్తా జిల్లాల్లో కోళ్ల పందేలు యథేచ్ఛగా జరిగాయి. ఉభయ గోదావరి జిల్లాల్లో తారాస్థాయిలో సాగాయి. గత ఏడాది కోడి పందేలు, గుండాటలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. ఈ సంవత్సరం పర్మిషన్ ఇవ్వడంతో పందెంరాయుళ్లు ఆనందంతో పొంగిపోయారు. కారు రాజా కారు అంటూ కోట్ల రూపాయల పందేలు కాశారు. కోనసీమ జిల్లా అమలాపురం, ఉప్పలగుప్తం, అల్లవరం మండలాల్లో కోడిపందేల బరులు భారీగా ఏర్పాట్లు చేశారు. ఇక కోడి పందేల ముసుగులో గుండాటలు కూడా జోరుగా జరుగుతున్నాయి. ఇక ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా 250 చోట్ల కోడి పందేలు జరిగాయని అంటున్నారు. భారీగా నగదు చేతులు మారింది.ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో కోళ్ల పందేలు జోరుగా సాగుతున్నాయి. చీకటి పడ్డా కోళ్ల పందేలు సాగుతున్నాయి. పందెం రాయుళ్లు తగ్గేదే లా అంటూ పందేలు కాస్తున్నారు. ఇక ఉమ్మడి క్రిష్ణా జిల్లాలో పెరూ కోళ్ళు, క్రాస్ బ్రీడ్ కోళ్లతో పందేలు వేస్తున్నారు పందెం రాయుళ్లు. పెరూ కోళ్లతో లోకల్ కోళ్లు చూసుకుందాం రా అంటూ కయ్యానికి కాలు దువ్వాయి. అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం గెద్దనపల్లిలో కార్పొరేట్ స్థాయిలో కోడిపందాలు జరుగుతున్నాయి. పోలీస్ ఆంక్షలు బేఖాతర్ అయ్యాయి. గోదావరి జిల్లాల్లో కోడి పందేల జాతర నెక్స్ట్ లెవెల్‌కు చేరింది. మనల్నెవడ్రా ఆపేది.. అంటూ కత్తులు కట్టుకుని కాలుదువ్వుతున్నాయి పందెం కోళ్లు. దెందులూరు, ఆచంట, పాలకొల్లు, నర్సాపురం, జంగారెడ్డి గూడెం.. ఇలా అనేక చోట్ల బరులు సిద్ధ చేసి తగ్గేదే లే అంటున్నారు. కొన్నిచోట్ల ప్రజా ప్రతినిధులే తొలి పందేన్ని ప్రారంభించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్ గుండాట ఆడారు. మలికిపురంలో కోడిపందాలు, గుండాటలు ప్రారంభించిన ఎమ్మెల్యే రాపాక స్థానికులతో కలిసి గుండాటలో సరదాగా తనూ ఒక చెయ్యేశారు. జూదం ఆడి.. కొంత డబ్బు కూడా పోగొట్టుకున్నారు. ఇక కోడి పందేలకు దీటుగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గుండాటల కూడా కొనసాగుతున్నాయి. చాలా చోట్ల జరుగుతున్న ఈ గుండాటల్లో లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయి. పోలీసుల ఆంక్షల్ని నిర్వాహకులు ఏమాత్రం లెక్కచేయడం లేదు. ఇక అమలాపురంలో డింకీ పందేలు వేస్తూ జనం ఎంజాయ్ చేశారు.

# మారుతున్న సూర్యభ్రమణం

## సంక్రాంతి 14 ఉంచి 15కు మార్పు

**తిరుమల,జనవరి16(మరో ఉదయం):**

ప్రస్తుతం సంక్రాంతి జనవరి 15న జరుపుకుంటున్నాం. మన చిన్నప్పుడు జనవరి 14న జరుపుకునే వారం. ఇలా ఎందుకు అన్నదే ప్రశ్న. 2008వ సంవత్సరం నుండి సంక్రాంతి పండుగ జనవరి 15న రావడం ప్రారంభమయింది.అంతకుముందు 1935 నుండి 2007 వరకు జనవరి 14ననే పండుగ. ఇదో 72 ఏళ్ల సమయం. ప్రతీ 72 సంవత్సరాలకు ఒకసారి పండుగ ఒకరోజు తర్వాతకు మారుతుంది.1935 నుండి 2007 వరకు జనవరి 14న,...2008 నుండి 2080 వరకు జనవరి 15న,...2081 నుండి 2153 వరకు జనవరి 16న సంక్రాంతి పండుగ వస్తుంది. సూర్యుడు ప్రతీ సంవత్సరం మకర సంక్రమణం చేసినప్పుడు 20 నిమిషాలు ఆలస్యం అవుతోంది. స్థూలగణన ఆధారంగా ఇది మూడు సంవత్సరాలకు ఒక గంట, 72 ఏళ్లకు ఒక రోజుగా మారుతోంది.

# కొత్తకొండ జాతరకు పోటెత్తిన భక్తులు

## కోరమీసాలు సమర్పించుకున్న ప్రజలు

**వరంగల్,జనవరి16(మరో ఉదయం):**

కొత్తకొండ వీరన్న జాతరకు భక్తులు పోటెత్తారు. మకర సంక్రాంతిని పురస్కరించుకొని ఏటా కొత్తకొండ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత ఘనంగా జరుగుతాయి. ఉత్సవాల్లో భాగంగా భోగిని పురస్కరించుకొని భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి. కోర మీసాలు సమర్పిస్తే కోరిన వరాలు అందిస్తాడని భక్తుల విశ్వాసం.ఉదయం నుంచే భక్తుల తాకిడి అధికమైంది. వరంగల్, కరీంనగర్, సిద్దిపేట, ఆదిలాబాద్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామికి మొక్కులు సమర్పించుకున్నారు. స్వామి దర్శనం కోసం భక్తులు

రెండు గంటల పాటు వేచి చూశారు. భక్తులకు ఆలయ పాలక మండలి అన్ని వసతులు సమకూర్చింది. కోరిన కోర్కెలు తీర్చే వీరన్నకు భక్తులు కోరమీసాలు సమర్పించుకోగా, స్వామికి అత్యంత ప్రీతిపాత్రమైన గుమ్మడికాయలతో మహిళలు స్వామివారికి సమర్పించారు. ఆలయంలో ఏటా ఆనవాయితీగా వరంగల్ అర్బన్ జిల్లాకు చెందిన దామెరుప్పుల వంశీయులు వీరబోనం సమర్పిస్తారు. ఉల్లిగడ్డదామెర, కడిపికొండ నుంచి హాజరైన వీరు స్వామి వారికి నైవేద్యం సమర్పించే ఆనవాయితీగా వస్తుంది. శివసత్తుల పూనకంతోపాటు వీరశైవులు వీరఖడ్గం చేతబూని నృత్యం చేస్తూ డప్పుచప్పుళ్ల మధ్య వీర బోనాన్ని ఆలయం చుట్టూ ప్రదర్శించి వీరభద్రునికి సమర్పించారు. ఈ తంతు సుమారు రెండు గంటలపాటు నిర్వహించారు. ర్యాలీలో భాగంగా ఎడ్లబండ్లు ఆలయం చుట్టూ తిరిగాయి. వీరబోనం వెంట వేలాది భక్తులు పాల్గొన్నారు.

# కిటకిటలాడిన మాంసం విక్రయ కేంద్రాలు

## భారీగా పెరిగిన మాంసం ధరలు

**విజయనగరం,జనవరి16(మరో ఉదయం):**

సంక్రాంతి పండుగ నేపద్యంలో మాంసం ధరలకు రెక్కలు వచ్చాయి. చిన్నా, పెద్ద తేడా లేకుండా, పేద ధనిక అనే తారతమ్యం లేకుండా చాలా మంది ఇళ్ళల్లో మంగళవారం మాంసం వంటలు వండుకొని తింటారు. ఈ నేపద్యంలో ఇదే అదునుగా భావించిన వ్యాపారులు ఒక్కసారిగా మాంసం ధరలను అమాంతంగా పెంచేశారు. మటన్ కేజీ 800 నుంచి 900 కి, చికెన్ 160 నుంచి 200, 240కి పెరిగిపోయాయి. చేపలు 120 నుంచి 150 కి, నాటు కోడి మాంసంకి మరింత గిరాకీ పెరిగిపోయింది. కేజీ మాంసం 700 నుంచి 1000 కి చేరిపోయింది. దీంతో కొనుగోలు దారుల బెంబేలెత్తి పోతున్నారు. ధరలు పెరిగిన తప్పదు కాబట్టి ఇదే అదునుగా వ్యాపారులు జేబులు నింపుకుంటున్నారు. ధరలు పెరిగినప్పటికీ పండగ కావడంతో ఉదయం 5 గంటల నుంచి చికెన్, మటన్, చేపలు మార్కెట్లు జనంతో నిండిపోయాయి. గంటల కొద్దీ ఉంటే తప్ప కేజీ మాంసం దొరకని పరిస్థితి అనేక ప్రాంతాల్లో నెలకొంది.

# అమ్మవారి ఆలయంలో ఆత్మార్పణం

## గొంతు కోసుకుని మరణించిన భక్తుడు

**భోపాల్,జనవరి16(మరో ఉదయం):**

ఓ భక్తుడు ఆలయంలో గొంతు కోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అమ్మవారికి ఆత్మార్పణం చేసుకునే క్రమంలో ఇలా పాల్పడ్డట్లుగా తెలుస్తోంది. రక్తపు మడుగులో పడి ఉన్న భక్తుడిని చూసి స్థానికులు షాక్ అయ్యారు. ఈ ఘటన మధ్యప్రదేశ్‌లోని మెహర్ జిల్లాలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు చెందిన లల్లారామ్(37) మెహర్ జిల్లాలోని శారద మాతా ఆలయానికి సోమవారం రాత్రి చేరుకున్నాడు. తన వెంట తెచ్చుకున్న కత్తితో లల్లారామ్ గొంతు కోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రక్తపు మడుగులో పడి ఉన్న భక్తుడిని గమనించిన స్థానికులు, పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న మెహర్ పోలీసులు.. డెడ్‌బాడీని స్వాధీనం చేసుకున్నారు. భక్తుడికి సమీపంలో ఉన్న కత్తిని స్వాధీనం చేసుకున్నారు. భక్తుడి ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గతంలో ఈ ఆలయంలో కొంత మంది భక్తులు తమ నాలుకలను కోసుకునేందుకు యత్నించి నట్లు స్థానికులు పేర్కొన్నారు. ఇక ఈ ఆలయానికి ప్రతి రోజు కొన్ని వందల మంది భక్తులు వచ్చి దర్శనం చేసుకుంటారని తెలిపారు.

# పండగవేళ పలు కుటుంబాల్లో విషాదం

## పతంగులు ఎగరవేస్తూ 9మంది మృతి

**హైదరాబాద్,జనవరి16(మరో ఉదయం):**

సంక్రాంతి పండగ పలువురి కుటుంబాల్లో పెను విషాదాన్ని నింపింది. ఎంతో ఉత్సాహంతో గాలిపటాలు ఎగురవేసిన పలువురు యువకులు, చిన్నారులు అనుకోకుండా మృత్యువు బారిన పడ్డారు. కొందరు గాలిపటాలు విద్యుత్ తీగలకు ఇరుక్కోవడంతో వాటిని తీస్తుండగా విద్యుత్ షాక్‌తో ప్రాణాలు కోల్పోగా, మరికొందరు గాలిపటాలు ఎగురవేస్తూ భవనాల పైనుంచి పడి మృతి చెందారు. దీంతో తెలంగాణ గాలిపటాల కారణంగా ఇప్పటి వరకు 9 మంది మృతి చెందారు. బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలోని యాప్రాల్‌లో పతంగులు ఎగురవేస్తూ ఓ యువకుడు బలి అయ్యాడు. అలాగే యాప్రాల్‌లోనే గాలిపటం ఎగురవేస్తూ భువన్ సాయి అనే బాలుడు నాలుగవ అంతస్తు పైనుంచి కింద పడ్డాడు. తీవ్రంగా గాయపడిన బాలుడిని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఇటు మధురానగర్‌లోనూ విషాదం చోటు చేసుకుంది. పతంగులు ఎగురవేస్తూ చౌహన్ దేవ్ (23) అనే యువకుడు మృతి చెందాడు. మధురానగర్ రహ్మత్‌నగర్‌లోని ఐదంతస్తుల భవనం పైనుంచి పడిపోవడంతో చౌహన్ దేవ్ అక్కడికక్కడే మృతి చెందాడు. అయితే చౌహాన్ మృతిపై తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చౌహాన్ స్నేహితులపై తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇలా సంక్రాంతి పండుగ వేళ హైదరాబాద్ నగరంలో వరుస విషాదాలు ఆయా కుటుంబాలను కలచివేశాయి. ఇప్పటివరకు గాలిపటాలు ఎగురవేస్తూ 9మంది మృతి చెందారు. రహ్మత్‌నగర్‌లో స్నేహితు లతో కలిసి గాలిపటాలు ఎగరవేయడానికి వెళ్లిన కపిల్ దేవ్ (23) అనే యువకుడు ఐదంతస్తుల భవనంపై నుంచి ప్రమాదశాత్తూ కిందపడి మృతి చెందాడు. అతడి మృతిపై తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# సంక్రాంతి సినిమాల సందడి

## హనుమాన్ అతి పెద్ద విజయం

సంక్రాంతి సీజన్ వస్తుందంటే సినిమాల సందడి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. స్టార్ హీరోల దగ్గర నుంచి చిన్న హీరోల వరకూ సినిమాలను రిలీజ్ చేయడానికి అదే సరైన సమయం అని చాలామంది దర్శక నిర్మాతలు నమ్ముతారు. అందుకే ముందుగానే తేదీలనూ ప్రకటిస్తుంటారు. ప్రతిసారిలానే ఈసారీ బాక్సాఫీస్ వద్ద భారీ పోటీ నెలకొంది. తెలుగులో అగ్ర తారలైన నాగార్జున,వెంకటేశ్,మహేశ్ బాబుతో పాటు చిన్న హీరో సజ్జా తేజ నటించిన సినిమాలు ప్రేక్షకులను అలరించాయి. నాసామి రంగా, సైంధవ్,గుంటూరు కారంతో పాటు, మనుమాన్ చిత్రాలు సంక్రాంతిబరిలో నిలిచాయి. మొత్తంగా సంక్రాంతి సినిమాలు బాగానే డబ్బు చేసుకున్నాయి. సంక్రాంతి పండగ సందర్భంగా నాలుగు సినిమాలు విడుదలయ్యాయి. మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబినేషన్ 'గుంటూరు కారం' జనవరి 12న విడుదలైతే, అదే రోజు చిన్న సినిమా 'హనుమాన్' కూడా విడుదలైంది. ఈ సినిమాకి ప్రశాంత్ వర్మ దర్శకుడు, తేజ సజ్జ కథానాయకుడు. తరువాత జనవరి 13న సీనియర్ నటుడు వెంకటేష్ నటించిన 'సైంధవ్' విడుదలయింది, దీనికి శైలేష్ కొలను దర్శకుడు. జనవరి 14న నాగార్జున, అల్లరి నరేష్, రాజ్ తరుణ్ నటించిన 'నా సామిరంగ' విడుదలైంది. విజయ్ బిన్ని మొదటిసారిగా దర్శకత్వం వహించిన సినిమా ఇది, ఎంఎం కీరవాణి సంగీతం సమకూర్చారు. సినిమా కూడా సంక్రాంతి పండగలో భాగం, అందుకే చిత్ర పరిశ్రమలో కూడా సంక్రాంతి పండగ సెలవులని వ్యాపారానికి అనుగుణంగా మలుచు కోవడానికి నిర్మాతలు ఈ పండగకి సినిమాలు విడుదల చేస్తారు. మామూలుగా అయితే రెండు సినిమాలు ఒకేరోజు విడుదలవుతాయి, కానీ ఇలాంటి పండగలప్పుడు నాలుగు సినిమాలు విడుదలైనా, ప్రేక్షకులు చూస్తారని నిర్మాతల భరోసా. అందుకే ఇలా నాలుగు సినిమాలు వేటికవే వైవిధ్యంగా వున్నవి ప్రేక్షకులని అలరిస్తాయని అనుకున్నారు. మొదటి రోజు రెండు సినిమాలు విడుదలయ్యాయి. ప్రశాంత్ వర్మ కొంతవరకు గ్రాఫిక్స్ వుపయోగించి తెలుగులో సూపర్ హీరో చిత్రాన్ని ఈ 'హనుమాన్' సినిమాతో ప్రేక్షకులకి పరిచయం చేసాడు. ఇందులో తేజ సజ్జ సూపర్ హీరో గా నటించాడు. ఈ సినిమాకి మొదటి రోజు థియేటర్స్ కొందరు ఇవ్వలేదు, అందుకని ఈ సినిమా ప్రీమియర్ ఆటలు ఎక్కువ వేసుకున్నారు. సంక్రాంతి సినిమాలల్లో ముందు విడుదలైంది ఈ 'హనుమాన్' సినిమానే. అయితే అనూహ్యంగా అందరి అంచనాలను తలకిందులు చేస్తూ, అనుకున్నదానికంటే చాలా పెద్ద విజయం సాధించింది 'హనుమాన్' సినిమా. ప్రేక్షకులు ముఖ్యంగా పిల్లలు ఈ సినిమాని చూడటానికి ఎగబడ్డారు అనే చెప్పాలి. ఒక్క తెలుగు రాష్టాల్లోనే కాదు, ఈ సినిమా, అటు హిందీ మాట్లాడే ప్రాంతాలలోనూ, అటు విదేశీ మార్కెట్ లోనూ సంచలనాలు సృష్టిస్తోంది. ఐదో రోజు కూడా ఈ సినిమాకి చాలా పెద్ద డిమాండ్ వుంది, అంటే ఈ సినిమా ఎంత విజయం సాధించిందో అర్థం చేసుకోవచ్చు. 'హనుమాన్' ఇంత పెద్ద విజయాన్ని సాధిస్తాడని ఊహించలేదు.

## సిద్దార్థ్, అదితిల హరిలోరంగహరి



టాలీవుడ్ లో ఒకప్పుడు లవర్ బాయ్ గా పేరు తెచ్చుకున్న హీరో సిద్దార్థ్ హీరోయిన్, అదితి రావు హైదరీతో రిలేషన్షిప్ లో ఉన్న విషయం అందరికీ తెలిసిందే. ప్రస్తుతం సినీ ఇండస్ట్రీలో క్రేజీ లవ్ బర్డ్స్ గా ఈ జంట చెట్టాపట్టాలేసుకుని తిరిగేస్తున్నారు. అయితే ఇప్పటివరకు తమ రిలేషన్షిప్ ని బయటికి చెప్పడం లేదు గాని చాలా సందర్భాల్లో ఈ జంట మీడియా కంట పడ్డారు. ఈ మధ్య విదేశాల్లోనూ కలిసి కనిపించారు. అంతెందుకు ఈ ఏడాది పెళ్లి కూడా చేసుకోబోతున్నారని వార్తలు తెరపైకి వచ్చాయి. ఈ జంట మరోసారి కలిసి బిగ్ స్క్రీన్ పై సందడి చేసేందుకు సిద్ధమైంది. ఇదే విషయాన్ని ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ నెట్ ఫ్లిక్స్ వెల్లడించింది. యంగ్ డైరెక్టర్ పవన్ సాదినేని దర్శకత్వంలో సిద్దార్థ్, అదితి రావు హైదరీ కలిసి ఓ సినిమా చేయబోతున్నారు. ఈ చిత్రానికి 'హరిలో రంగ హరి' అనే క్రేజీ టైటిల్ ఫిక్స్ చేశారు. క్రాస్ పిక్చర్స్ పతాకంపై సునీత తాటి, వ్యావు థామస్ కిమ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇది ఓ కొరియన్ సినిమాకి రీమేక్ అని తెలిసింది. ఈ మూవీ ఓటీటీ రైట్స్ ని నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. సంక్రాంతి సందర్భంగా నెట్ ఫ్లిక్స్ ఈ మూవీ టైటిల్ ని అఫీషియల్ గా అనౌన్స్ చేసింది. కాగా సిద్దార్థ్, అదితి రావు హైదరీ 'మహా సముద్రం' సినిమాలో తొలిసారి నటించారు. 'ఖీచీ 100' మూవీ ఫేమ్ అజయ్ భూపతి ఆ సినిమా డైరెక్ట్ చేశారు. శర్వానంద్ మరో హీరోగా నటించాడు. భారీ అంచనాలతో వచ్చిన ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో విఫలమైంది. కానీ సినిమాలో సిద్దార్థ, అదితి రావు హైదరీ మధ్య రొమాన్స్, కెమిస్ట్రీ బాగా వర్కౌట్ అయింది. ఈ మూవీ షూటింగ్ టైం నుంచి వీరిద్దరి మధ్య రిలేషన్షిప్ ఏర్పడింది. అది కాస్త ప్రేమగా మారింది. గత కొంత కాలంగా వీరిద్దరూ ఘాటు ప్రేమలో మునిగి తేలుతున్నారు. రీసెంట్ గా అమిర్ ఖాన్ కూతురు పెళ్లి పార్టీకి కూడా కలిసి వెళ్లారు. అంతకు ముందు ఫారిన్ వెకేషన్ లో కలిసి కనిపించారు. ఇప్పుడు ఇద్దరు కలిసి సినిమా కూడా చేస్తున్నారు. దీంతో ఈ సినిమాపై ఆడియన్స్ లోనూ ఆసక్తి నెలకొంది. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలను మూవీ టీం వెల్లడించనుంది.

## విశ్వంభర కాన్సెప్ట్‌కు భారీ స్పందన

విశ్వంభర కాన్సెప్ట్ వీడియో నెట్టింట 5 మిలియన్లకుపైగా డిజిటల్ వ్యూస్ నంబర్ వన్ స్థానంలో ట్రెండింగ్‌లో నిలిచింది. వశిష్ఠ ముందుగా చెప్పినట్టుగా ఈ ప్రాజెక్ట్ చిరంజీవి కెరీర్‌లో టాప్-10 బెస్ట్ సినిమాల జాబితాలో టాప్3లో ఉంటుందని తాజా వీడియోతో అర్థమైపోతుంది. వశిష్ఠ కట్ చేసిన టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియో సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. 2023లో దసరా సందర్భంగా పూజా కార్యక్రమాలతో లాంఛ్ చేయగా.. అందుకు సంబంధించిన వీడియో, ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రాన్ని లీడింగ్ బ్యానర్ యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్నారు. ఆర్‌ఆర్‌ఆర్ లాంటి భారీ చిత్రానికి పనిచేసిన లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్ గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తుండటంతో అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి. ఈ సినిమాలో ఆరు పాటలుంటాయని ఇప్పటికే అప్‌డేట్ ఇచ్చేశారు ఎంఎం కీరవాణి. ఈ మూవీ నుంచి మేకర్స్ ఇప్పటికే కాన్సెప్ట్ పోస్టర్ లాంఛ్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. మీ అందరికీ సినిమాటిక్ అడ్వెంచర్‌ను అందించడానికి మేమంతా సిద్ధం.. అంటూ డైరెక్టర్ వశిష్ఠ సినిమా అనౌన్స్‌మెంట్ నుంచే సినిమాపై క్యూరియాసిటీని తెగ పెంచుతున్నాడు.

# సినిమా వార్తలు

## నెట్టింట్ వైరల్‌గా కంగువా పోస్టర్లు




కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తోన్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా కంగువ సూర్య 42 ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రానికి శివ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే లాంఛ్ చేసిన ఈ మూవీ గ్లింప్స్ వీడియో, కంగువ పోస్టర్లు నెట్టింట వైరల్ అవుతూ.. సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ఇప్పటికే పొంగళ్ శుభాకాంక్షలు తెలియజేస్తూ రిలీజ్ చేసిన కొత్త లుక్‌లో సూర్య చేతికి టాటూస్ ఉండటం చూడొచ్చు.ముందుగా ప్రకటించిన ప్రకారం కంగువ సెకండ్ లుక్ విడుదల చేశారు. సెకండ్ లుక్‌లో ఓ వైపు వారియర్‌గా కత్తి పట్టుకుని కనిపిస్తుండగా.. మరోవైపు స్టైలిష్ లుక్‌లో మ్యాజిక్ చేస్తున్నట్టుగా మెస్మరైజ్ చేస్తున్నాడు సూర్య. కంగువలో దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. బాబీడియోల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. స్టూడియో గ్రీన్-యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీ 3డీ ఫార్మాట్‌లో సందడి చేయనుంది. సూర్యకు బ్లాక్ బస్టర్ ఆల్బమ్స్ అందించిన రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ కంగువ చిత్రానికి బ్యాక్ గ్రౌండ్ స్కోర్, మ్యూజిక్ అందిస్తుండటంతో అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి. గతానికి, ప్రస్తుతకాలానికి మధ్య ఉండే కనెక్షన్‌తో సాగే స్టోరీలైన్ ఆధారంగా కంగువ తెరకెక్కుతున్నట్టు ఇన్‌సైడ్ టాక్. సూర్య మరోవైపు సుధా కొంగర డైరెక్షన్‌లో సూర్య 43లో కూడా నటిస్తున్నాడని తెలిసిందే. ఇటీవలే సూర్య.. కంగువ కోసం నా చివరి షాట్ పూర్తయింది. కంగువ నాకు చాలా ప్రత్యేకం. మిమ్మల్ని అందరికీ స్క్రీన్‌పై చూసేందుకు ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్నానని ట్వీట్ చేస్తి ÷నైల్ అప్‌డేట్ అందించాడని తెలిసిందే. ఈ ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుండగా.. రిలీజ్ డేట్‌పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

## తంగలాన్‌పై అంచనాలు పెంచిన గ్లింప్స్

కోలీవుడ్ స్టార్ హీరో చియాన్ విక్రమ్ నుంచి రాబోతున్న మోస్ట్ ఎక్జయిటింగ్ ప్రాజెక్టుల్లో ఒకటి తంగలాన్ పా రంజిత్ దర్శకత్వంలో అడ్వెంచరస్ హిస్టారికల్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతోంది. ఇప్పటికే విడుదల చేసిన తంగలాన్ గ్లింప్స్ వీడియోతోపాటు ఫస్ట్ లుక్ పోస్టర్లు సినిమాపై క్యూరియాసిటీ అమాంతం పెంచేస్తున్నాయి. ముందుగా ఈ చిత్రాన్ని రిపబ్లిక్ డే కానుకగా విడుదల చేయాలని నిర్ణయించగా.. అనివార్య కారణాల వల్ల వాయిదా పడ్డది. 2024 వేసవిలో తంగలాన్ థియేటర్లలో సందడి చేయబోతుందని ఇటీవలే వార్తలు రాగా.. దీనిపై అధికారిక అప్‌డేట్ అందించారు మేకర్స్. ఏప్రిల్‌లో తంగలాన్‌ను విడుదల చేస్తున్నట్టు ప్రకటించిన మేకర్స్.. తేదీపై మాత్రం సస్పెన్స్ పెట్టారు. ఇటీవలే బంగారం, రక్తం, కన్నీటి చుట్టూ సాగే కథ అంటూవిక్రమ్ తన సైన్యంతో సమరాన్ని వెళ్తున్న నయా లుక్ గూస్‌బంప్స్ తెప్పిస్తోంది. ఈ చిత్రంలో మాళవికా మోహనన్, పార్వతి తిరువొత్తు ఫీ మేల్ లీడ్ రోల్స్ లో నటిస్తుండగా.. పశుపతి, డానియెల్ కల్టగిరోన్ కీ రోల్స్ పోషిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా వస్తోన్న ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్, నీలమ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై కేఈ జ్ఞానవేల్ రాజా తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. తంగలాన్ నుంచి విడుదల చేసిన మాళవికా మోహనన్ లుక్.. డీగ్లామరైజ్‌డ్‌గా కనిపిస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తోంది. ఇప్పటిదాకా గ్లామరస్ పాత్రలకే పరిమితమైన ఈ భామ తంగలాన్‌లో నయా అవతార్‌ను చూపించబోతున్నట్టు స్టన్నింగ్ లుక్‌తో క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్ పా రంజిత్.




## హనుమాన్ విజయంపై దర్శకేంద్రుడి శుభాకాంక్షలు

ఈ సంక్రాంతికి టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద నాలుగు సినిమాలు పోటాపోటీగా విడుదలయ్యాయి. అన్ని సినిమాలు హౌస్‌ఫుల్ కలెక్షన్స్‌తో రన్ అవుతున్నాయి. సంక్రాంతి అనేది సినిమాల పండగ కూడా కావడంతో.. ప్రేక్షకులు వారికి అందుబాటులో ఉన్న సినిమాని చూసేస్తున్నారు. వెంకీ 'సైంధవ్' రేసులో కాస్త వెనుకపడినప్పటికీ కలెక్షన్స్ విషయంలో మాత్రం బాగానే స్కోర్ చేస్తోంది. ఇక 'హను-మాన్' బీభత్సానికి అయితే థియేటర్లే దొరకడం లేదు. హిందీ బెల్ట్‌లో కూడా 'హను-మాన్' భారీగా కలెక్షన్స్ రాబడుతోంది. తాజాగా ఈ సంక్రాంతికి వచ్చిన 'హను-మాన్', 'నా సామిరంగ' సినిమాలపై దర్శకేంద్రుడు కె. రాఘవేంద్రరావు ట్విట్టర్ ఎక్స్ వేదికగా రియాక్ట్ అయ్యారు. ముందుగా 'హను-మాన్' గురించి చెబుతూ.. సంక్రాంతి వేళ వచ్చిన హనుమాన్ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ అయినందుకు చాలా సంతోషంగా ఉంది. ఈ చిత్రంలో హీరో తేజ సజ్జా నటన, ప్రశాంత్ వర్మ దర్శకత్వం, విజువల్‌గా చిత్రాన్ని తెరకెక్కించిన విధానం అద్భుతంగా ఉన్నాయి. చిత్ర బృందానికి శుభాకాంక్షలు. అందరికి భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు' అని పేర్కొన్నారు.




Edited,printed,published and Owned by sredhar ,Kancham publication.D no.9/20a,main road.yadiki.515408, anantapuram.dist,RNI.Regn.no.Tel tel/2012/40975Email.maroudayamap@gmail.com